

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 24 ఆగష్టు 2025
పేజీలు 8





# ఎవరిది తప్పు?

## -ఇసుక తవ్విన వారిదా ? -నిబంధనలు లేకపోయిన పట్టించుకొని అధికారులదా?

## -ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు -క్వారీలో కూరుకుపోయి మరణించిన విద్యార్థులు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట-రాయచోటి ఘాట్‌రోడ్డు మధ్యలో బాలరాజుపల్లె వద్దనున్న చెయ్యేరులో ఇసుక క్వారీ వాళ్లు ఇష్టారాజ్యంగా నదిని తవ్వి పడేస్తున్నారు. క్వారీ నిబంధనల ప్రకారం నదిలో ఒక మీటరు(మూడు అడుగులు) లోతున మాత్రమే ఇసుక తవ్వుకోవాలి. కానీ క్వారీ నిర్వాహకులు పదిమీటర్లలోతు కూడా తవ్వేస్తున్నారు. దీంతో నీటి ప్రవాహం ఉన్నప్పుడు ఈ గోతులు మృత్యుపాశాలు అవుతున్నాయి. ఎక్కువ కాలం నీళ్లు ప్రవహించిన చోటు ఇసుకనేల కూడా గట్టి పడుతుంది. అడుగుపెడితే బెత్తెడు మహా అంటే అడుగులోతు కన్నా ఎక్కువ దిగబడదు. అదే గోతుల్లో చేరిన ఇసుకైతే లూజుగా ఉంటుంది కాబట్టి మనిషి కూరుకుపోతాడు. లోతులేదులే అని అడుగుపెట్టి అందులో కూరుకుపోయి మరణిస్తారు. ఇలాంటి చోట మనిషిని మరో మనిషి కాపాడగలిగే పరిస్థితి కూడా ఉండదు. ఇసుకలో కూరుకుపోయే మనిషిని ఈతపైనున్న మనుషులుపైకి లాగలేరు. కింద అడుగు పెట్టి పైకితోద్దామంటే వాళ్లూ కూరుకుపోతారు. ఎంబీఏ విద్యార్థుల విషయంలో జరిగింది ఇదే! పొరపాటునో, గ్రహపాటునో ఒకరిని ఒకరు పట్టుకుని ముగ్గురూ మునిగిపోయారు. పోలీసులు జేసీబీ తెప్పించి గుంతలోని నీటిని మళ్లించి లోతు తగ్గాక జేసీబీతో లోడితే ముగ్గురి మృతదేహాలూ ఒకేచోట లభించాయి.

### కాలేజి టు క్వారీ

అన్నమాచార్య యూనివర్సిటీ అధికారులు, పోలీసులు, విద్యార్థుల కథనం మేరకు ఈ దుర్ఘటన వివరాలిలా ఉన్నాయి. అన్నమాచార్య యూనివర్సిటీలో ఒక్కో విభాగానికి వారంలో ఒకరోజు కాలేజీ మధ్యాహ్నం వరకే ఉంటుంది. ఎంబీఏ వాళ్లకు గురువారం మధ్యాహ్నం వరకే కాలేజీ కావడంతో ఎనిమిది మంది విద్యార్థులు లోకేశ్వర్ రెడ్డి, బాల దిలీప్, మహేంద్ర, ఆనంద్, అనిల్, దిలీప్, చంద్రశేఖర్ రెడ్డి, కేశవ నీటి ప్రవాహం వద్ద ఎంజాయ్ చేయాలనుకున్నారు. అందుకు అవసరమైనవి తీసుకుని రాజంపేట నుంచి బయల్దేరి వెళ్లారు. బాలరాజుపల్లెవద్ద రాయచోటి వైపున్న బ్రిడ్జి చివర కుడిపక్కగా నదిలోకి దిగారు. వెంట మద్యం బాటిళు ఉండటం వల్ల ఇసుక రవాణా కోసం వేసిన మట్టి రోడ్డులో రెండు కిలోమీటర్ల దూరం వెళ్లారు. అక్కడ ఇసుక క్వారీ వద్ద నీటి ప్రవాహం పక్కన సిట్టింగ్



వేశారు. లోకేశ్వర్ రెడ్డి, బాల దిలీప్, మహేంద్ర, ఆనంద్, అనిల్ ఈత కొట్టుకుంటూ ఈ పక్క నుంచి ఆ పక్కకెళ్లారు. నీళ్లలోకి దిగే దగ్గర గుంతగా ఉండటంతో దిలీప్, చంద్రశేఖర్ రెడ్డి, కేశవ ఒకరి చేతులు ఒకరు పట్టుకుని దిగారు. ముగ్గురూ దిగేసరికి ఇసుక జారింది. నీళ్లలో మునిగిపోతూ కేకలేశారు. అవతలి పక్కకెళ్లిన వాళ్లు వెంటనే తిరుక్కుని వీళ్ల వద్దకు వచ్చేసరికి కూరుకుపోయారు. "మేము ఆ వైపు వెళ్లగానే వీళ్ల కేకలు వినిపించాయి. వెంటనే తిరుక్కుని రావడం మిగతా 2లో




# కలసి నడుద్దాం రాజంపేట అభివృద్ధి సాధిద్దాం

## -చమర్తికి శుభాకాంక్షలు వెల్లువ

- ప్రజా సమస్యలపై వేగంగా స్పందించాలని అధికారులకు సూచన,,,
- గ్రామాలలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి,,,,
- ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి,,,
- ప్రతి నాయకునికి కార్యకర్తకు అందుబాటులో అండగా ఉంటా,,,
- కార్యకర్త సంతోషంగా ఉన్నప్పుడే తన లక్ష్యం నెరవేరుతుంది,,,
- టిడిపితోనే రాజంపేట నియోజకవర్గానికి కొత్త శోభ
- చమర్తి జగన్మోహన్ రాజు

2 లో






# నీళ్లు మింగేస్తాయి జాగ్రత్త!

## -ఈతన్నా నేర్పాలి... నీళ్లంటే భయమన్నా నేర్పాలి!

**నీళ్లు మనదాకా వస్తే మనం అజాగ్రత్తగా వాడినా, అతిగా వాడినా అవి మన అవసరాలు తీరుస్తాయి. కానీ మనం వాటిదాకా వెళ్లి అతి చేస్తే అమాంతం మింగేస్తాయి. అజాగ్రత్తగా ఉంటే మెత్తగా మడిచి లోపల పెట్టేసుకుం టాయి. ఇకపై వాటి అవసరం మనకు లేకుండా చేసేస్తాయి.**



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ తరానికి నీళ్లలో దిగాలని ఉన్నంత మోజు ఈత నేర్చుకోవడంపై లేదు. స్విమ్మింగ్ పూల్ దగ్గర నేర్చుకునే ఈత నీటి మిగతా 2లో

సూర్య www.suryaa.com
ఆదివారం
24 ఆగష్టు 2025

## డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కవితా రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని నాయనిచెరువుపల్లి రోడ్డులో నివాసమున్న దాసరిపల్లి సదాశివరెడ్డి భార్య కవితా రెడ్డి ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి చిత్తూరులో ఎస్జిటి మూడవ స్థానంలో నిలిచి సత్తా చాటారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు చదువుతున్న క్రమంలో.. సచివాలయాల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ పరీక్ష రాసి.. సచివాలయం ఉద్యోగిగా ఎంపికయ్యానని.ఆ తర్వాత కొద్ది నెలలకే ఆ ఉద్యోగం వదులుకుని డిఎస్సీ కోసం సిద్ధమయ్యానని.. కష్టపడి చదివి ఈ క్రమంలో డీఎస్సీ రాసి ఎస్జిటి మూడవ ర్యాంకు సాధించి 100కు 92.43 మార్కులు వచ్చాయని తెలిపారు. ఇందుకు ముఖ్య కారణం నా జీవిత భాగస్వామి సదాశివరెడ్డి నా ప్రతిభకు ఎంతో కృషి చేసి సహకరించారని ఇంతటితో కాకుండా మరింత ముందుకు వెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.

## వైసీపీని వీడి టిడిపిలో భారీ చేరికలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండల పరిధిలోని స్థానిక బొజ్జవారి పల్లి గ్రామపంచాయతీలో ఉన్న దాదివారిపల్లి గ్రామస్తులు సుమారు 200 పైచిలుకు కుటుంబాలు నేడు నందలూరు సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు దాదివారిపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నందలూరు సుబ్రమణ్యం రెడ్డి అలియాస్ చిట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకెళ్లడం మాకెంతో స్ఫూర్తినిచ్చిందని అదే స్ఫూర్తితో రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో చేరడంతో ఆనందాన్ని ఇస్తుందని తెలియజేస్తూ, నేడు జరగబోయే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టిడిపి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అధికారులు టిడిపి కార్యకర్తలతో కలిసి పని చేయండి

### -రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి



రాజంపేట, మేజర్ న్యూస్: అధికారులు టిడిపి కార్యకర్తలతో కలిసి గ్రామాల అభివృద్ధి కి కృషి చేయాలని రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ని రాజంపేట మండల పంచాయతీ సెక్రటరీలు ఘనంగా సన్మానించడం జరిగినది. రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి చమర్తి మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి మెలసి పని చేయాలని, అంతేకాకుండా గ్రామాల అభివృద్ధికి సహకరించి మరియు ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే వారిని ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని చమర్తి అధికారులకు తెలియజేయడమైనది.

## ఎవరిది తప్పు?

**(మొదటి పేజీ తరువాయి)**వల్ల గస్స ఎక్కువైపోయింది. అయినా ఇంత కొడుతూనే ఒకరినన్నా కాపాడదామని ప్రయత్నించాను. అతను నా భుజం మీద చేయి వేయడంతో నేను మునిగి నీళ్లు తాగేశాను. నా పనీ అయిపోయిందనే అనుకున్నాను. నా వెనకే వచ్చిన అనిల్ బలంగా లాగడంతో బతికి బయటపడ్డాను. అందరం గస్స మీద ఉండటం వల్ల ఏమీ చేయలేకపోయాం" అని మహేంద్ర ఆవేదన వ్యక్తం చేశాడు. చనిపోయిన ముగ్గురూ చాలామంచి వాళ్లని చెబుతూ బాధపడ్డాడు. ఇలాంటి ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి అనుభవజ్ఞులు నదిలో దిగేటప్పుడు పొడవాటి కట్టె ఒకటి తీసుకుని ముందు గుంత ఉందా, ఇసుక దిగబడుతోందా అని పొడిచి చూసుకుంటూ ముందుకెళ్లేవారు.

# కలిసి నడుద్దాం రాజంపేట అభివృద్ధి సాధిద్దాం



రాజంపేట, మేజర్ న్యూస్బీ రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం అధికారులు, టిడిపి నాయకులు, ప్రజలతో పాటు తాము కూడా ముందడుగు వేస్తూ కలసి అభివృద్ధి చేసుకుందామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం సాయంత్రం రాజంపేట టిడిపి కార్యాలయం నందు ఆయనను కలిసేందుకు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, నియోజవర్గ స్థాయి అధికారులు విచ్చేశారు. ఈ సందర్భంగా చమ్మర్థికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు, నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సమస్యలు ఏమైనా ఉంటే తనదృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, టిడిపిలో పనిచేస్తున్న ప్రతి నాయకుడు కార్యకర్త సంతోషంగా ఉన్నప్పుడే లక్ష్యం నెరవేరుతుందని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన అవకాశాన్ని కచ్చితంగా సద్వినియోగపరచకుంటామని ఆయన తెలియజేశారు.



## మైనార్టీలకు అండగా ఉంటాం

మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్ద పీట వేస్తుందని, మైనార్టీలను ఓటు బ్యాంకుగా కాకుండా వారికి ప్రత్యేక గౌరవాన్ని, వారి సమస్యలను పరిష్కరించేందుకే చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, మైనార్టీలు కూడా మనకి మంచి ఎవరు చేస్తున్నారో గుర్తించి సహకరిస్తే రాజంపేట అభివృద్ధి సాధ్యమవుతుందని, మైనార్టీలకు ఉన్న ఎటువంటి సమస్యనైనా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, తనకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారులపరంగా కూడా మైనార్టీ సమస్యల పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తమ ముస్లిం సోదరులకు అందుబాటులో ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయన చేత కేక్ కట్ చేయించి తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలియజేశారు.



## గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి పని చేయాలి

గ్రామాలలో అధికారులు టిడిపి కార్యకర్తలతో కలిసి పని చయాలని, సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు కార్యకర్తలతో చర్చించి ముందుకు వెళ్లాలని, సమస్యలను పరిష్కరించడంలో వేగంగా స్పందించాలని, అలాగే అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్నవారు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని, అలాగే గ్రామాలలో చేపట్టే కార్యక్రమాలను తప్పనిసరిగా ఆయా గ్రామాల నాయకులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## చమర్తిని కలిసిన పలువురు అధికారులు

రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును పలువురు అధికారులు కలిశారు. మండల అభివృద్ధి అధికారి తో పాటు రాజంపేట మండలం పంచాయతీ సెక్రెటరీలు, మండల రెవెన్యూ అధికారి, రాజంపేట మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ తో పాటు ఇతర శాఖ అధికారులు కూడా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కావున ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు దృశ్య సారించాలని ఆయన తెలియజేశారు.

# నీళ్లు మింగేస్తాయి జాగ్రత్త!

**(మొదటి పేజీ తరువాయి)** ప్రవాహాల దగ్గర సమస్య తలెత్తితే పెద్దగా ఉపయోగపడదు. నీళ్లలో దిగడం అంటే తమాషా కాదు. అందుకే రకరకాల ఈతలున్నాయి. పై ఈత, లో ఈత, వెనకీత, పక్కీత, నిలువీత(కప్పీత)లతోపాటు ఏటీత అని ఒక ప్రత్యేక ఈత ఉంది. దీనికి కొన్నిచోట్ల ఎన్టీఆర్ ఈత అనే పేరు కూడా ఉంది. నీటి ప్రవాహాలు, సుడులు ఉన్నచోట ఈ ఈత చాలా ప్రయోజనకరమని పెద్దలు చెబుతారు. ఈత వచ్చినంత మాత్రాన విర్రవీగాల్సిన పని లేదు. ఎంత ఈత వచ్చినోళ్లయినా 40, 50 సెకన్ల కన్నా ఎక్కువ సేపు ఊపిరి తీసుకోకుండా నీటి లోపల ఉంటే చనిపోతారు. నీళ్ల లోతు తెలీదు. నీటి మందం(పల్చని, చిక్కని) లో కూడా తేడాలుంటాయి. నీళ్లు మందంగా ఉంటే ఎక్కువ సేపు ఈదలేరు. ఒక్కసారి నీళ్లలో దిగాక అలుపొచ్చి లోతులో ఆగిపోతే అంతే సంగతులు. అందుకనే అనుభవజ్ఞులు అనేక రకాల ఈతలు నేర్పుతారు. వీటిలో అత్యంత ముఖ్యమైనవి వెనకీత, నిలువీత. ముఖం మాత్రమే పైకి కనిపించేలా(ఊపిరి ఆడటం కోసం) నీళ్లపై వెల్లకిలా పడుకుని నిదానంగా కాళ్లూ చేతులు నీళ్లల్లోనే ఆడించడం వెనకీత. నిటారుగా నిలబడి కాళ్లూ చేతులు నీళ్లలోనే ఆడించడం నిలువీత. ఇవి రెండూ శరీరాన్ని పెద్దగా శ్రమ పెట్టవు. పైగా రిలాక్స్ అవ్వచ్చు(గస్స తీర్చుకోవచ్చు) కూడా!. ఈ రెండూ తప్పక నేర్చుకోవాలి. ఈత వచ్చాక ఇవి చాలా సులువుగా అలవాటవుతాయి. మరొకటి ఏటీత అదే ఎన్టీఆర్ ఈత. క్రికెట్లో బౌలింగ్ వేసేటప్పుడు చెయ్యి పైకి తిప్పినట్టు రెండు చేతులు మార్చి మార్చి కొట్టాలి. నీటి ప్రవాహాలు, సుడుల్లో చిక్కుకున్నప్పుడు ధైర్యంగా ఈ ఈత కొట్టగలిగినవాళ్లు మాత్రమే బయటపడతారు. ఈతంటే నీళ్లపై తేలడం, ముందుకు పోవడం మాత్రమే కాదు. ఇన్ని రకాలుగా ఈతలు కొట్టగలిగితేనే ఈత వచ్చినట్టు అనుకోవాలి. ఈత నేర్చుకోని, నేర్చుకోలేని వాళ్లకు వాళ్ల పెద్దలు నీళ్లంటే భయమన్నా నేర్పాలి. అప్పుడే పిల్లల బతుకులు గంగపాలు కాకుండా ఉంటాయి.

### మద్యం మత్తు.. జనాలకు ఎక్కని విషాదం

20వ తేదీ బుధవారం సాయంత్రం కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో నీటి కుంటలో దిగి ఆరుగురు చిన్నారులు మృత్యువాత పడితే ముఖ్యమంత్రి స్పందించి విచారం వ్యక్తం చేశారు. 21వ తేదీ గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లాలో ఎంబీఏ చదువుతున్న విద్యార్థులు ముగ్గురు నీళ్లలో పడి చనిపోతే జిల్లా మంత్రి కూడా స్పందించలేదు. పోలీసులు, అధికారులు, చివరికి సామాన్య జనం కూడా ఈ సంఘటనను సీరియస్ గా తీసుకోలేదు. ఒక తండ్రిదైతే తమవాడికి ఈత వస్తుందని తెలిసినా ఈత రాదని చెప్పుకోవాల్సిన దుస్థితి. తమ విద్యార్థులు ముగ్గురు అర్ధాంతరంగా చనిపోయినా స్పందించలేని నిస్సహాయ స్థితి యూనివర్సిటీ యాజమాన్యానిది. దీనంతటికీ కారణం ఏంటో తెలుసా? కేవలం వీళ్లు తమ వెంట మద్యం తీసుకెళ్లడం. మందు తాగుతూ ఎవరి కంటా పడకూడదు కాబట్టి ఎక్కడ చూసినా నీళ్లు పారుతున్నా ఇసుక డంపుల దాకా వెళ్లారు. అక్కడ ఎవ్వరు తాగారు, ఎంత తాగారు, ఎవ్వరు తాగలేదు అనేది ఎవరూ చూడరు. దుర్ఘటన చోటుచేసుకోవడానికి మద్యం ఎంతవరకు కారణమో తెలీదుగానీ, ఈ నేపథ్యం మాత్రం దానికంత ప్రాధాన్యత లేకుండా చేసింది. ముగ్గురు యువకుల ప్రాణాలు గంగలో కలిసిపోయినా బాధ్యుల్లో చలనం రాకుండా చేసింది. చెడు అలవాట్ల దుష్ఫలితం ఎలా ఉంటుందో చెప్పడానికి ఈ దుర్ఘటనను నిలువెత్తు సాక్ష్యంగా చెప్పవచ్చు. అదేగనుక ఎవరైనా ఏదైనా పని మీద వెళ్లి ఇదే ప్రమాదానికి గురై ఉంటే దానికి వచ్చి ఉండే ప్రాధాన్యత మరోలా ఉండేది. తప్పు ఇసుక క్వారీ నిర్వాహకుల మీదకు వెళ్లి ఉండేది.

### మందుకొడితే మోకాటి లోతు చాలు

పారే నీళ్ల వద్ద మందుకొట్టి మజా చేసుకోవడంపై మోజున్నవారు ఎవరు ఎన్ని చెప్పినా వినరని, అలాంటివారు మోకాటిలోతు నీళ్లుండే ప్రాంతాలకే పరిమితం కావాలని అనుభవజ్ఞులు చెబుతున్నారు. మద్యం సేవించినప్పుడు మనసులో భయానికి తావుండదని, అందువల్ల మత్తెక్కాక లోతు చూసుకోకుండా, జాగ్రత్తలు పాటించకుండా నీటిలో దూకేస్తారని, అది ప్రాణాంతకం అవుతుందని హెచ్చరిస్తున్నారు. రక్షించడానికి వచ్చినోళ్లకు కూడా ప్రాణాపాయం పొంచి ఉంటుందని చెబుతున్నారు.



## అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి యువ నాయకులు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం టిడిపి యువ నాయకులు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన సమర్థి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలను సమర్పించి కలిశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ నాయుడు, చప్పిడి సుబ్బరాయుడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు జి.అర్.టి పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం

### - సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చిన్ని పిలుపు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 24వ తేది ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డు జి.అర్.టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు చెన్నై శంకర్ నేత్రాలయ సౌజన్యంతో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర మండలాల ప్రజలు దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వారు,ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,దృష్టి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కోరారు.కంటిలో శుక్లం ఉన్న వారిని గుర్తించి,వారిని చెన్నైకి శంకర్ నేత్రాలయ ఆసుపత్రి వారి బస్సులో తీసుకువెళ్లి ఐఓల్ ఆపరేషన్లు పూర్తి చేసిన అనంతరం,తిరిగి మదనపల్లి చేర్చడం జరుగుతుందని వివరించారు.కావున అవసరమైన వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.అలాగే రోగులకు ఉచితంగా మందులు,కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇతర వివరాలకు చిన్ని 9440078976,9849173171 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## విశ్వం సీబీఎస్సీ పాఠశాలకి అరుదైన గౌరవం

### - డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రిన్సిపల్స్ అవార్డు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** విశ్వం సీబీఎస్సీ స్కూల్ తన సంస్థలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందిస్తూ,విద్య పట్ల అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించి,దూరదృష్టి గల నాయకురాలిగా ఉన్న డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియకు ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉంది.డాక్టర్ ప్రియ తన అవిశ్రాంత కృషి ద్వారా విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు సమాజానికి సాధికారత కల్పించి,విద్యా రంగంపై శాశ్వత ప్రభావాన్ని చూపింది.యువ మనస్సులను పెంపొందించడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం పట్ల ఆమె నిబద్ధత ఆమెకు ఈ గౌరవనీయమైన గుర్తింపును తెచ్చిపెట్టింది.ఎడ్యుటెక్ ఎక్స్పో నిర్వహించిన సర్వే ఆధారంగా ఉత్తమ నాయకుల నామినేషన్ ప్రక్రియను షార్ట్‌లిస్ట్ చేశారు.వారిలో ఉత్తములను ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేశారు.ఈ అవార్డు ప్రదానోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లోని నియో కన్వెన్షన్‌లో జరిగింది.విద్యకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ ఈ గౌరవనీయమైన అవార్డును డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియకు అందజేశారు.ఈ గౌరవానికి చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపాల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ గుర్తింపు ఆమెకు విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడంలో మరియు రాబోయే తరాలకు సాధికారత కల్పించడంలో ప్రేరణనిస్తుందని ఆశిస్తున్నా మన్నారు.







## అన్నమాచార్య యూనివర్సిటీలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

రాజంపేట,మేజర్ న్యూస్‌బీ అన్నమాచార్య యూనివర్సిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, సమన్వయంతో లిలి“జాతీయ అంతరిక్ష దినోత్సవం”ను శుక్రవారం విశేషంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం అంతరిక్ష రంగంలో సాధించిన విజయాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించాయని, విద్యార్థులు కూడా అంతరిక్ష పరిశోధనలో నూతన ఆవిష్కరణలతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ మాట్లాడుతూ అంతరిక్ష విజ్ఞానం అనేది యువతకు స్ఫూర్తిదాయకమైన రంగమని, శాస్త్రవేత్తల త్యాగం, కృషి వల్లే నేడు భారత్ అంతరిక్ష శక్తిగా ఎదిగిందని చెప్పారు. విభాగాధిపతి డాక్టర్ జె. చిన్నబాబు విద్యార్థులకు ఉపగ్రహ సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలో భవిష్యత్ అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో వక్తలు విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్, ఆదిత్య, గగనయాన్ వంటి మిషన్లను ప్రస్తావిస్తూ, విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోడల్స్, పోస్టర్ల ప్రదర్శన, క్విజ్, టెక్నికల్ సెమినార్లలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికేట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి. హెచ్. నాగరాజు, డాక్టర్ సి. వెంకటేష్, డాక్టర్ ఎస్. కరీముల్ల తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే పి. రమేష్ బాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## వ్యాపార రంగాలపై మహిళా సంఘ సభ్యులు దృష్టి సారించాలి

### -బికే అగ్రి బిజినెస్ హెడ్ రఘుతేజ



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని ఐకెపి మహిళా సంఘ సభ్యులు వ్యాపార రంగాలపై దృష్టి సారించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఇండియన్ బ్యాంక్ అగ్రి బిజినెస్ హెడ్ రఘునాథ సూచించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా సంఘాలకు రుణ పంపిణీలో ఇండియన్ బ్యాంక్ అగ్రగామిగా నిలిచినట్లు చెప్పారు. మహిళలు భవిష్యత్తులో మరింత వృద్ధి సాధించడానికి చిన్న చిన్న వ్యాపారాలు, పరిశ్రమలతో పాటు పాడి ఆవులు,గొర్రెల పెంపకం ఇంకా పలు రకాల వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం పీఎం జివిస్‌వై రుణాలు పొంది తద్వారా సబ్సిడీతో తమ అభిరుచులకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. మహిళలు చేసే వ్యాపారాలకు మార్కెటింగ్ సౌకర్యానికి ఐకెపి అధికారులు సహకరించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏపీఎం గంగాధర్, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్, సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో పర్య వరణానికి నష్టం

### -దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** బి.కొత్తకోట పట్టణంలో శనివారం తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి స్వర్ణా ఆంధ్ర స్వచ్చంద్ర ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ద్వారా సమాజానికి అధిక శాతం కీడు కలుగుతొందని ఆందోళన వ్యక్తపరిచారు. ముఖ్యంగా ఒక్క సారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యా వరణానికి నష్టదాయకమన్నారు. వాడిపడేసిన వస్తువులు భూమిలో చాలా యేళ్ళ పాటు కరగకుండా నేలను విషతుల్యంగా మార్చు తున్నాయన్నారు. కాలుష్య కారకమైన ఇలాంటి వస్తువుల వినియోగం ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా కాగితంతో తయారైన బ్యాగ్ లు ఇతరత్ర వస్తు వులు వినియోగించాలని సూచించారు. కాగితం వస్తువులు త్వరగా భూమిలో నశించిపోతాయి కాబట్టి భవి ష్యత్తు లో వీటిని ఉపయోగిస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పల్లవి ఏవో రమాదేవి టిడిపి నాయకులు మద్దినాయన పల్లె మస్తాన్ రెడ్డి, దాదం లోకనాథ్ రెడ్డి,శివరాం రెడ్డి,సంకు రామచంద్ర,చావిడి కిట్టన్న, దేరంగుల ఓబులేసు, ఆది, గంజి మోహన్, దేరంగుల నారాయణ, ఎండి మస్తాన్, సుబ్బన్న,,శివారెడ్డి, కుంటపల్లి నరసింహారెడ్డి, మనోహర్ నాయుడు, దుర్గా రెడ్డి, శ్రీనివాసులు, నరసింహులు, నగీన బేగం, జనసేన నాయకులు చింతల కిరణ్, బిజెపి నాయకులు కావడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

▪ రక్తం అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం ▪ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో రోగులకు అవసరమైన రక్తాన్ని నిరంతరం అందుబాటులోఉంచేందుకుచర్యలు తీసుకుంటామని జిల్లాకలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్నికలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్ఓ మధు సూదన్ రావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మీడియాతో మాట్లాడుతూ రోగులకు అవసరమైన రక్తాన్ని అందు బాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం 10 యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని తెలిసిన వెంటనే రెవెన్యూ అసోసియేషన్ స్పందించి కనీసం 200 యూనిట్ల రక్తాన్ని ఉచితంగా అందించేందుకు ముందుకు రావడాన్ని కలెక్టర్ అభినందించారు. రక్తదానం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు ఎంతో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో పంచాయతీ రాజ్, ఇతర ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీల వంటి వర్గాలను కూడా రక్తదాన శిబిరాల్లో పాల్గొనేలా ఆహ్వానిస్తామని కలెక్టర్ తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షించి, అవసరమైన పండ్లు, జ్యూస్ అందజేస్తూ సురక్షితంగా రక్త సేకరణ చేపట్టాలని సూచించారు. రాయచోటి తహసీల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త యూనిట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో





జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని, 200 యూనిట్ల రక్తాన్ని సేకరించడమే లక్ష్యమని తెలిపారు. పేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా రక్తాన్ని అందించడంలో ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెవెన్యూ సిబ్బందికి పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దిక్, వైద్య సిబ్బంది,రెవెన్యూసిబ్బంది,వివిధడివిజన్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన రక్తదానం చేశారు. రక్తదానం చేసిన అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు పండ్లు పంపిణీ చేయగా, రాజంపేట సబ్ కలెక్టర్‌కు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జ్యూస్ అందజేశారు.

# శ్రీ సాయిలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మరియు అధ్యాపకులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా, గురువుగా, పత్రికా సంపాదికుడిగా, రాజకీయనాయకుడిగా, ప్రతి సందర్భంలో నమ్మిన సిద్ధాంతానికి నిలబడిన ప్రకాశంలోని పట్టుదల, నిర్భీతి ,నిష్కలంక వ్యక్తిత్వం భావి తరాలకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు .ఉజ్వల దేశభక్తి, నిరుపమాన త్యాగ గుణం, అలుపెరగని కార్య దీక్ష ప్రకాశం పంతులను మహోన్నతునిగా మలిచాయని, యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .బాలాజీ , వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి కే.రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

టంగుటూరి ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శం - డిఆర్ఓ మధుసూదన్ రావు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అడుగుజాడలు అందరికీ ఆదర్శం కావాలని డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శనివారంరాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జన్మదిన వేడుకలను రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధు సూదన్ రావు ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో తన చొక్కా చించి ధైర్యంగా రొమ్ము చూపించి ధైర్యముంటే కాల్చమని బ్రిటిష్ పోలీసులకు సవాలు చేసిన ధీశాలి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజాసేవలో తన జీవితాన్ని దార పోసిన మహనీయుడు అన్నారు. ఒక మారుమూలగ్రామంనుండి చదువుకొని న్యాయవాది వృత్తి చేపట్టి, అనంతరం స్వరాజ్యం అనే దినపత్రిక తెలుగు తమిళ సంచికలలో ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు కృషిచేసి, మద్రాసులో సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకి గుండుకు తన గుండెను ఎదురొడ్డి స్వేచ్ఛా స్వతంత్రాల కోసం గర్జించి, జగతిని జాగృతం చేసి యువతలో స్వాతంత్ర ఉద్యమకాంక్షను రగిలించిన త్యాగధనులుఆంధ్రకేసరిఅనేబిరుదునిచ్చి గౌరవించిన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.



ఆయన అడుగుజాడలే ఆదర్శంగా ప్రతి ఒక్కరూ దేశభక్తి, క్రమశిక్షణతో మెలిగి మంచి పౌరులుగా రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలోకలెక్టరేట్ ఏవో , కలెక్టరేట్ సెక్షన్‌లసూపరిం టెండెంట్లు, రాయచోటి ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయపుసిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత పై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలి

సబ్ కలెక్టర్ భావన




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి పరిశుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్ అండ్ బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒత్తిడిని జయించి లక్ష్యాలను అధిగమించాలి

▪ మిట్స్ యూనివర్సిటీలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు ▪ హాజరైన ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డిజి రామ్మూర్తి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అయిన మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు శనివారం ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు.మదనపల్లె పోలీస్ డిపార్ట్‌మెంట్ రేవతి ఫౌండేషన్ నుండి ప్రఖ్యాత మోటి వేషనల్ స్పీకర్,కెరీర్ కోచ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ నిపుణుడు డిజి రామమూర్తి స్ఫూర్తిదాయకమైన సెషన్‌ను నిర్వహించారు.తన ప్రసంగంలో రామమూర్తి ఒత్తిడి నిర్వహణ,వ్యక్తిత్వ వికాసం కెరీర్ మార్గదర్శకత్వంపై దృష్టి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యార్థులు విద్యా వ్యక్తిగత జీవితంలో సమతుల్యతను కాపాడుకోవడానికి ఒత్తిడిని సమర్థవంతంగా ఎదురుకోవాలన్నారు.నిజ జీవిత ఉదాహరణలు ఇంటరాక్టివ్ చర్చల ద్వారా ఆయన విద్యార్థులను సానుకూల ఆలోచన,స్వీయ-క్రమశిక్షణ స్థితిస్థాపకతను పెంపొందించుకోవడానికి ప్రేరేపించారు. విద్యార్థుల లక్ష్యాల స్పష్టత,సమయ నిర్వహణ విశ్వాసంపై విజయం సాధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు సత్వరమార్గాల కంటే స్థిరమైన ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని,కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ వారి పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి భయం మరియు





సంకోచాన్ని అధిగమించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు వారి పిల్లల భవిష్యత్‌కోసంఎంతోతాపత్రయ పడుతుం టారు, వారి ఆశలకు తగట్టుగా విద్యార్థులు మసులుకోవాలని, చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి లక్షణాలతో మెదులుకోవాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం తయారు చేసిన వీడియో ను యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ యెన్. ద్వారకనాథ్ చేతులమీదుగా ప్రారం భించారు.ఈ కార్యకమంలో కో-ఆర్డినేటర్ యు.విజయ లక్ష్మి,అధ్యాపకులువిద్యార్థులుపాల్గొన్నారు.

## పరిశుభ్రమైన జిల్లాగా అన్నమయ్య జిల్లాను తీర్చిదిద్దాలి : కలెక్టర్ చామకూరి శ్రీధర్




**కలకడ, మేజర్‌న్యూస్ :** స్వేచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా కలకడ గ్రామపంచాయతీ లో పర్యటించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్. కలకడ ఆర్టీసీ బస్టాండ్ కోడలిలో మనవహారంచేసి, స్వర్ణాంధ్ర లక్ష్యం పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సమాజంగా మార్చడమే లక్ష్యమని ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి వర్షాభావంతో రోడ్డుపైన మురికిగా మారిన ప్రదేశంలో శానిటైజ్ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత మరియు పచ్చదనం, జీవన నాణ్యతను పెంచే ఆరోగ్యకరమైన, మెరుగైన జీవనశైలిని కలిగిన జిల్లాగా అన్నమయ్య జిల్లాను తీర్చేదిద్దడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని అన్నారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పచ్చదనం, ఆరోగ్యం పై, అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మహేశ్వరి బాయ్, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, ఎంపీడీవో ఆర్ ప్రతాప్ రెడ్డి , కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మన్న, పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ అధికారులు, కలకడ గ్రామపంచాయతీ, బాలయ్యగారిపల్లి గ్రామపంచాయతీ, బాట వారి పల్లి గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయఅధికారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## మదనపల్లె కీర్తిప్రతిష్టలు పెంచిన కరాటే విద్యార్థులు

– అభినందించిన సహస్ర హాస్పిటల్ అధినేత డాక్టర్ రామిరెడ్డి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మరియు బోధివరల్డ్ రికార్డ్ సాధించిన లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ మురళి,మాస్టర్ కరాటే విద్యార్థులు పునీత్ కుమార్ లీ,మోహిత్ కుమార్ లీ,ఎస్.జహీర్ అహ్మద్,షేక్ అర్బాజ్,కె.హారిక,కె.మోక్షిత్,సి.యువరాజులనుఅభినందించారు.ఈ సందర్భంగాడాక్టర్ రామిరెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్,గంజాయి మహమ్మారికి దూరంగాఉండాలని,మోటార్ సైకిల్ నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయకూడదని,తలకుహెల్మెట్‌తప్పనిసరిగాధరించాలని పిల్లలకు, పెద్దలకుపౌష్టికఆహారంతోపాటుశారీరికవ్యాయామం తప్పనిసరిగా చేస్తూ ప్రతి ఒక్కరూఆరోగ్యంగాఉండాలనిసూచించారు.కరాటేవిద్యార్థులు మరిన్ని అవార్డులుసాధించిమదనపల్లికి,దేశానికిమంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం : భారతి



**రాజంపేట ,మేజర్‌న్యూస్:** పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని ప్రధానోపాధ్యాయురాలు భారతి పిలుపు నిచ్చారు.రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా పలు కార్య క్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వర్షాభావం పరిశుభ్రతపై చిత్ర లేఖనం వ్యాస రచన, పోటీలు నిర్వహించారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థు ల చేత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఓబులేసు, పి .జనార్ధన్, బి.శేషగిరి,ఎస్.వి.రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు, యం.చెన్న కేశవులు,పి.విజయ బాస్కర్, శ్రీరాములు, అనిల్ కుమార్,యన్.రాజయ్య, అమరావతి, ప్రణవి, సువర్ణ సుందరి,దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిహెచ్ఓ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శపాఠశాలనుశనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా ప్రత్యేక అధికారి జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె టీచింగ్ నాన్– టీచింగ్ సిబ్బంది ఇన్ టైమ్ అవుట్ టైమ్ హాజరు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల పరిశీలన మరియు విద్యార్థుల నమోదు శాతము, హాజరు శాతము మరియు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనము మరియు ఆదర్శ పాఠశాల వసతిగృహ పరిశీలన చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనము చేశారు., స్టాకు, వంటగదులు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయులు వసతి గృహం వార్డెన్, పంచాయతీ సెక్రటరీ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

– జడ్.సి లయన్ డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ కాలనీ నందు గల లయిన్స్ ఐ హాస్పిటల్‌లో 22 ఉచిత కంటిశుక్లం ఉచిత శస్త్ర చికిత్సలను పూర్తిచేయడం జసరిగిందని లయిన్స్ క్లబ్ ఎంజెఎఫ్ లయన్ గౌతమ్ రెడ్డి,లయన్ డాక్టర్ నివేదిత,జడ్.సి లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు తెలిపారు.ఈ సందర్భంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మందులు అందజేసి,జాగ్రత్తలు చెప్పి వారిని ఇళ్లకు పంపడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో అందత్వాన్ని నివారించడం కోసం శాస్వత ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు లయన్స్ కంటి ఆసుపత్రి నందు 25 వేల మందికి ఉచిత ఆపరేషన్లు చేయడమే కాకుండా ఒక లక్షమందికిపైగా స్క్రీనింగ్ చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా ముందుకు సాగుతోం దని స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ తో కూటమి ప్రభుత్వం సక్సెస్

దాసరిపల్లి కల్పనా రెడ్డి



**ములకలచెరువు , మేజర్ న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో శనివారం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి ఆరు మండలాలమహిళనాయకురాళ్లతోసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్పనా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ తో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యామని, కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన శ్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన సీఎంకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయి భారీ ఎత్తున మహిళల బహిరంగ సభకు ఏర్పాటు కు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు తోబాటు తంబళ్లపల్లె రైతాంగానికి హంద్రీనీవా, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి చేస్తున్న కృషికి నేడు రైతులతో పాటు మహిళలు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయనకు అండగా కూటమి ప్రభుత్వానికి తమ వంతు కృతజ్ఞతలు తెలియజేయడానికి భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి శ్రీకారం చుట్టామనినియోజకవర్గంలోనిప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి బహిరంగ సభను విజయవంతం చేయాలనికోరారు.ఈకార్యక్రమంలోఆరు మండలాలకుచెందినటిడిపి మహిళా నాయకురాలు సిద్ధమ్మ, పూలసుజాత,వనజమ్మ,నగీన బేగం, అనిత,మల్లికా బేగం మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురబలకోటలో ఉచిత వైద్యశిబిరం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండల కేంద్రం కురబలకోటలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్ జంగా ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణలో జరిగింది. ఈ వైద్యశిబిరంలో అన్నిరకాల జబ్బులను పరీక్షించారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులు, మాత్రలు ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్యశిబిరాన్ని కురబలకోట, అంగళ్లు, తెట్టు గ్రామాలకు చెందిన సుమారు 200 మందికి పైగా సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య బృందంతో పాటు టీడీపీ మాజీ మండల కన్వీనర్ జంగా ఎల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్, చిన్న రాజారెడ్డి, చలపతి, హరి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

- మన గ్రామం మన పరిసరాల శుభ్రత
- రాజంపేట డిఎల్‌పిఓ మస్తాన్ వలి




**చిట్వేలి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర నవ్యాంధ్ర శుభ్రత పరిశుభ్రత వంటి వాటిపై రాబో వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ మన ఇంటి ముందు చెత్త వేసుకునే దానికన్నా చెత్తను సమకూర్చి చెత్త బండిలో వేస్తే ఆరోగ్యకరమని మన గ్రామం మన పరిసరాల శుభ్రత మన లక్ష్యంగా ముందుకు వెళదామని రాజంపేట డిఎల్పిఓ మస్తాన్ వలి, అన్నారు. శనివారం, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై స్థానిక ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి ముఖ్య అతిథిగా డిఎల్పిఓ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పారిశుధ్య కార్మికులు సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యకరంగా ఉండగలుగుతా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. చెత్త బండి వచ్చినప్పుడు పొడి చెత్త తడి చెత్త వేరుగా ఉంచి చెత్త బండిలో వేస్తే అది ఎంతో ఉపయోగకరమన్నారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనకు ఆరోగ్యకరమని మన చేతుల్లోనే ఆరోగ్యం పెట్టుకుని అనారోగ్యం పాలు ఎందుకు కావాలని ఆయన తెలియజేశారు. ఇరవై ఒక్క గ్రామపంచాయతీలోనూఈకార్యక్రమాన్నితప్పకుండా పాటించాలని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం
24 ఆగస్టు 2025

## ఘనంగా అయిదవ శ్రావణమాస ఉత్సవాలు



**గాలివీడు,మేజర్‌న్యూస్** : ఆఖరి శ్రావణ శనివారాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గత నెల నుంచి ప్రతి శనివారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఉన్న అంజన్న స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యంగా చారిత్రిక పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన గండిమడుగులో శ్రావణమస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లాకు సరిహద్దులో ఉండడంవల్ల శ్రీ సత్య సాయి ,కడప , అన్నమయ్య జిల్లాలనుంచి అత్యధికంగా భక్తులు గండిమడుగు కు రావడం జరిగింది. గండిమడుగులోని పాపాకి నదిలో పుణ్య స్థానాలు ఆచరిస్తే చేసిన పాపాలన్నీ పోతాయనిభక్తులనమ్మకం.అలాగే మనలోని వివిధ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకఅలంకరణనిర్వహించిపూజలనుచేశారు. నువ్వులు కూడా పంచాయితీ నాగురుమండ్లపల్లిలోవెలసినఅంజన్నకు గ్రామ ప్రజలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించిభక్తాదులకుఉచితఅన్నదానకార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## ఒంటిమిట్టలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ
## ముఖ్యఅతిథిగా హాజరైన సీఈవో ఓబులమ్మ



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకునివారణకు చర్యలు ప్రతి ఒక్కరు వ్యక్తిగతపరిశుభ్రతపాటించవలసినదిగాజిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి ఓబులమ్మ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ జాన్ పర్వీన్ సచివాలయం నుండి ఒంటిమిట్ట దేవాలయ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్యం పై సఅవగాహన కల్పించడం సోలార్ స్క్రీనింగ్ లైట్లు ప్రారంభించి వీధులలో కలిగే తిరుగుతూ డ్రైనేజీ కాలువల యందుపూడికపనులనుకూడాపరిశీలించిఉన్నారుఈ కార్యక్రమంలో డివిజనల్పంచాయతీ అధికారి విజయభాస్కర్ ఆర్ రమణారెడ్డి ఎంపీడీవో సుజాత తాసిల్దార్‌దామోదర్‌రెడ్డిపంచాయతీ కార్యదర్శి సుధాకర్ సచివాలయ సిబ్బంది ప్రజలునాయకులుజడ్పిటిసిముద్దు కృష్ణ రెడ్డి బొబ్బిలి రాయుడు పాల్గొన్నారు.

## మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం
## ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం మనందరికీ తెలిసిందే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో చిట్వేలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం, ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థినీలుతో కలిసి స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకొనినిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరము భాగస్వాములైమనమున్నప్రాంతాన్నిశుభ్రపరచుకునిఆరోగ్యకరంగా ఉందామన్నారు. విద్యార్థులందరూ భోజనం చేయడానికి ముందు వాష్ రూమ్‌కి వెళ్లిన తరువాత చేతులను కాళ్లను శుభ్రంగా నీటితో శుభ్రం చేసుకోవాలని తెలియజేశారుచాలావ్యాధులుచేతులనుశుభ్రంగాకడుక్కోకపోవడంవలన వస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక పరిశోధనలో తెలియచెప్పిందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అదుపు తప్పి ఆటో బోల్తా

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** బలిజపల్లి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.స్థానికుల కథనం మేరకు శనివారం ఉదయం పది గంటల ప్రాంతంలో గాలివీడు నుండి నడింపల్లి వైపు వెళుతున్న ఆటో జగనన్న కాలనీ వద్దకు రాగానే అదుపుతప్పి బ్రిడ్జ్ మీద నుండి క్రిందకు పడిపోయింది.అయితే అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఆటోలో ఉన్న పాల క్యాన్లు,ఎరువు బ్యాగులు కాలువలో పడ్డాయి.అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



## స్వమిత్వ భూ లాభాల గురించి సచివాలయ సిబ్బందికి డిపిఓ రాజ్యలక్ష్మి అవగాహన సదస్సు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్** : ఒంటిమిట్ట సచివాలయంలో.లిలిస్వమిత్వలిలి కార్యక్రమాన్ని 250 గ్రామాల్లో భూములకు సంబంధించిన వివరాల గురించి ఖాళీ భూముల గురించి ఖాళీ స్థలాల గురించి ఇంజనీరింగ్ అసిస్టెంట్. విఆర్ఓ.పంచాయతీసెక్రెటరీవీరుముగ్గురు కలిసి గురించి వివరాలు సేకరించి వాటికి పత్రాలు తయారు చేయించి యజమాని కి లాభం చేకూర్చే విధానమే. స్వామిత్వ.ఈపత్రాలతోబ్యాంకులో రుణాలుకూడాతీసుకోవచ్చని డిపిఓరాజ్యలక్ష్మి అన్నారు. పంచాయతీ కార్యదర్శులు. వీఆర్వోలు. ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్ల షాపులపై విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక తనిఖీలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఎరువుల డీలర్ల షాపులపై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది. ఎరువులను నిర్ణయించిన ఎమ్మార్పీధరలకే విక్రయించాల్సిందిగా అదేవిధంగా అటాచ్మెంట్ లేకుండా ఎరువులను విక్రయించాల్సిందిగాఆదేశించారు.జిల్లాలోయూరియ తగినంత స్టాక్స్ అందుబాటులో ఉన్నాయని మరియు కొత్త స్టాక్స్‌కూడావస్తున్నాయనిజేమురళీకృష్ణ ఎఫ్ఆర్ఓ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తెలిపారు.యూరియా లభ్యత గురించి రైతులు భయాందోళనలు పొంద





వలసినఅవసరంలేదనితెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,రైల్వే కోడూరు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రైల్వే కోడూర్, హార్టికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ మండల వ్యవసాయ అధికారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# టైరు పేలి బోల్తాపడ్డ ఇన్నోవా కారు

- ఇరువురు మృతి,ఆరు మందికి గాయాలు
- బి.కొత్తకోట మండలం,గోల్లపల్లి వద్ద ప్రమాదం
- సీఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సహాయక చర్యలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** టమోటా మండిలో పనిచేసుకునే కూలీలు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు బోల్తా కొట్టడంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు.అందులో ప్రయాణిస్తున్న మరో ఆరు మంది గాయపడ్డారు.వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.ఈ సంఘటన శనివారం తెలవారుజామున బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీసులు కథనం మేరకు వివరాలు. మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లి వద్ద ఉన్న టమోటా మార్కెట్ యార్డులోని ఎస్వీఎస్ కమిషన్ మండిలో పట్టణం శివార్లలోని బికేపల్లి కాలనీకి చెందిన శ్రీనివాసులు (49) అమ్మచెరువు మిట్టకు చెందిన సాయిప్రతాప్ (22),పట్టణంలోని దేవళం వీధికి చెందిన నిజాం (25),మహబూబ్ బాషా (27),



పఠాన్ ఖాదర్ ఖాన్ (50),చోటు (30),మధు (30),సుహైల్ (23) పనిచేసేవారు.ఈ క్రమంలో మొలకలచెరువులోని కేజీఎన్ టమోట మండిలో టమోటాలు కొనుగోలు నిమిత్తం శుక్రవారం రాత్రి ఇన్నోవాకారులోవెళ్లారు.అక్కడటమోటాలను కొనుగోలు చేసి వాటిని లారీలకు లోడ్ చేసి ఉదయం 4 గంటల సమయంలో మదనపల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోని గోళ్లపల్లి వద్ద ఇన్నోవా కారు టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న శ్రీనివాసులు,సాయిప్రతాప్ లు అక్కడికక్కడే మృతి చెందారు.మిగిలిన6 మంది గాయపడ్డారు. గమనించినస్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు.వీరిలో నిజాం, మహబూబ్ బాషా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైనచికిత్సకోసంబెంగళూరుకు తరలించారు. మిగిలిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్సలు అందించారు.సంఘటన స్థలానికి బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# పుల్లంపేటలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ నందు సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి కె ముత్తయ్య ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పుల్లంపేట కుమారి పి. జయశ్రీ , సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు ప్రజలు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో క్రింద కనపరిచిన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1. చెత్త కుప్పలను





తొలగించడం జరిగినది 2. వీదులను శుభ్రం చేయడం జరిగినది. 3. బ్లీచింగ్ మరియు సున్నం చల్లడం జరిగినది. 4. మాన్సూన్ హైజీన్ కు సంబంధించి మురుగునీటిని రోడ్లపైకి వదలరాదని గృహ యజమానులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారివారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగినది. 5. జెసిబి సహాయంతో విధులు వెంబడి ఉన్న కంపచెట్లు తొలగించడం జరిగినది.

# ఆదిత్యలో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగుపై అతిథి ఉపన్యాసం



**– హాజరైన ట్రయాంజ్ డిజిటల్ సర్వీసెస్ టెక్నికల్ లీడ్ డాక్టర్ వి.రహమతుల్లా**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐ అండ్ డీఎస్) విభాగం ఆధ్వర్యంలో శనివారం ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ : ఫండమెంటల్స్ నుండి హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీసెస్ అనే అంశంపై ఒక అతిథి ఉపన్యాసాన్ని నిర్వహిం చింది.ఈ సెషన్‌ను బెంగళూరులోని ట్రయాంజ్ డిజిటల్ సర్వీసెస్ టెక్నికల్ లీడ్ డాక్టర్ వి.రహమతుల్లా ప్రసంగిం చారు.ఆయనకు క్లౌడ్-ఆధారిత ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ టెక్నాలజీలలో అపారమైన నైపుణ్యం ఉంది.ప్రారంభోత్సవ కార్యక్ర మానికి కళాశాల యాజమాన్యం, ప్రతినిధులు హాజరయ్యారు.కరస్పాండెంట్ ఆర్.రామమోహన రెడ్డి,అధ్యక్షుడు ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యావేత్తలు మరియు పరిశ్రమ పద్ధతుల మధ్య అంతరాన్ని తగ్గించడంలో విభాగం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను రూపొం దించడంలో క్లౌడ్ కంప్యూటింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ప్రాముఖ్యతను వారు నొక్కి వక్కాణించారు.తన ముఖ్యోపన్యాసంలో డాక్టర్ రహమతుల్లా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) యొక్క ప్రధాన భావనలను విశదీకరించారు.క్లౌడ్ ఆర్కిటెక్చర్,సర్వీస్ మోడల్స్, డిప్లాయ్‌మెంట్ మోడల్స్ మరియు కాస్ట్ ఆప్టిమె జేషన్ వ్యూహాల యొక్క ప్రాథమికాలను వివరిం చారు. హెల్త్‌కేర్,బ్యాంకింగ్,ఇ-కామర్స్ విద్యతో సహా వివిధ రంగాలలో క్లౌడ్ స్వీకరణ యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. ఆచర ణాత్మక అభ్యాసాల సెషన్ విద్యార్థులకు క్లౌడ్ ఇన్‌స్టెన్స్‌లను సెటప్ చేయడం,స్టోరేజ్ సేవలను కాన్ఫిగర్ చేయడం మరియు భద్రతా ప్రోటోకాల్‌లను అర్థం చేసుకోవడంలో ఆచరణాత్మక అనుభవాన్ని అందించింది.ఈ ఆచరణాత్మక విధానం విద్యార్థులు సైద్ధాంతిక జ్ఞానాన్ని మాత్రమే కాకుండా ఐటీ పరిశ్రమకు అవసరమైన వాస్తవ ప్రపంచ నైపుణ్యాలను కూడా పొందేందుకు వీలు కల్పించింది.ఈ కార్యక్రమంలో ఏఐ అండ్ డీఎస్,సీఎస్ఈ మరియు సీఎస్ఈ (ఏఐ) యొక్క అన్ని బి.టెక్ తృతీయ సంవత్సరం విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు రిసోర్స్ పర్సన్‌తో చురుకుగా సంభాషించారు క్లౌడ్ కెరీర్ అవకాశాలు సర్టిఫికేషన్‌లపై విలువైన అంతర్దృష్టులను పొందారు.సెషన్ ఇంటరాక్టివ్ ప్రశ్నోత్తరాలతో ముగిసింది.ఇక్కడ విద్యార్థులు పరిశ్రమ ధోరణులు మరియు క్లౌడ్ డిప్లాయ్‌మెంట్ సవాళ్లపైవారిసందేహాలనునివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమం అత్యంత ప్రభావవంతమైనది తాజా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా నిపుణుల నేతృత్వంలోని సెషన్‌ల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.

# సంరక్షణ పద్ధతులలో అధిక దిగుబడులు




**గాలివీడు,మేజర్‌న్యూస్ :** సంరక్షణ పద్ధతులతోని అధిక దిగుబడులు జన మన శాస్త్రవేత్త మానస వివిధ రకాల సంరక్షణ పద్ధతులు అవలంభించడం ద్వారా వివిధ రకాల పంటలను అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన వన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ మానస పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలంలోని నూలివీడు, పులి కుంట, సీసీ పల్లి లోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ వారు మామిడి రైతులకు, రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డా. ఎస్. మానస మాట్లాడుతూ, కొమ్మ కత్తిరింపుల ఆవశ్యకత, కత్తిరింపులు చేసే విధానాలను, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. రైతులు తప్పనిసరిగా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన మొక్కలతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. ఈ సమయంలో అధికంగా వచ్చే ఆకు జల్లెడ గూడు పురుగు మరియు కాండం తొలుచు పురుగుల నియంత్రణ చర్యలు విశదీకరిస్తూ సూక్ష్మపోషక యాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను తెలియ జేశారు. రైతు పొలాలను సందర్శించి చీడపీడల గురించివివరించారు.ఉద్యానశాఖఅధికారి సింధూరిమాట్లాడుతూరైతులుసమగ్రమైన యాజమాన్య పద్ధతులు వాడటం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చుఅని తద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు తెలిపారు. మిరప లో కూడా సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారిని సింధూరి,ఉద్యాన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

# రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు వైఎస్సార్

**– మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం**




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రాంతానికి సాగు,తాగునీరు అందించిన ఏకైక ముఖ్యమంత్రిగాచరిత్రలోస్ధానంసంపాదించిన మహనీయుడుదివంగతముఖ్యమంత్రివై.ఎస్ రాజశేఖరరెడ్డి మాత్రమేనని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ 2004లో వై.ఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన వెంటనే హంద్రీ-నీవా కాలువ నిర్మాణం చేపట్టారని వివరించారు.హంద్రీ-నీవా కాలువ నిర్మాణం కోసం రెండు దశలో రూ.6800 కోట్లు మంజూరు చేసి రాయలసీమ ప్రాంత ప్రజల కలల సాకారమైన హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణం శ్రీకారం చుట్టారన్నారు.ఇందులో ప్రదాన కాలువలు,లిఫ్ట్ రిజర్వాయర్లు పూర్తి చేశారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే 85 శాతం పనులు పూర్తి అయ్యాయని, దురదృష్టవశాత్తు అపార భగీరథుడు రాజశేఖర్ రెడ్డి అకాలమరణంతోతరువాతవచ్చిన ముఖ్యమంత్రులు త్వరితగతిన పనులు పూర్తి చేయకుండా ఆలస్యం చేశారని,2019 జగన్మోహన్ రెడ్డి సిఎం అయిన తరువాత పనులు వేగం పుంజుకుంది.ఈ సమయంలోనేజగన్మోహన్ రెడ్డి గాలేరు – నగిరి,హంద్రీ – నీవా అనుసంధానం కోసం రూ.నాలుగు వేల కోట్లతో టెండర్లు పిలిచింది.పనులు 20 శాతం పనులు పూర్తి అయిన తరువాత ప్రభుత్వం మారడంతో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయని వెల్లడించారు.కదిరి, తంబళ్లపల్లె,మదనపల్లె, పుంగనూరు,పలమనేరు,కుప్పం నియోజకవర్గాలకు పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగు,తాగు నీరు అందించాలంటే గాలేరు,నగరి – హంద్రీ-నీవాకు అనుసంధానం చేయాలని సూచించారు.ఈ ప్రాజెక్టు పైన కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లా తోపాటు అనంతపురం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.హంద్రీనీవా కాలువ నీటిసామర్థ్యం 3200 క్యుసెక్కుల నుండి 6000 వేల క్యూసెక్‌లకుపెంచాలనిడిమాండ్ చేశారు. హంద్రీనీవాకాలువనీటిసామర్థ్యంపెంచి ప్రాజెక్టులు, చెరువులకు నీరు అందించాలని కోరారు.అంతేకాకుండా మదనపల్లె ప్రజలకు తాగునీరు అందించే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని,తద్వారా గతంలో చేపట్టిన నీటి ప్రాజెక్టు ద్వారా ఇంటింటికి నీరు అందించాలని కోరారు.

# పారిశుద్ధంపై అవగాహన ర్యాలీ



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోశనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా ఆధ్వర్యంలో అధికారుల అవగాహన ర్యాలీ జరిగింది. సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పారిశుధ్యంతోపాటుపరిసరాలశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పలుచోట్ల పారిశుద్ధ్య పనులు చేపట్టి మొక్కలు పెంపకం, సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, కార్యదర్శి శ్రీనివాస రావు, విఆర్ఓ వెంకట్ రమణ, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్,ఫోర్డు నరసిం హులు, టిడిపి నాయకులు నర్సింహులు,రామాంజులు,రషీద్ భాష, పద్మావతి, భాస్కర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారి స్రవంతి మరియు తాసిల్దార్ ప్రదీప్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు మరియు ఎరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు అమ్మితే రైతులు తమకు సమాచారం అందజేయాలని తెలిపారు.

# ఒంటిమిట్ట ఫారెస్ట్ రేంజ్ ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ ఆదేశాలు మేరకు శనివారం ఆగస్టు 23న ఫారెస్ట్ రేంజ్ ఆవరణంలో సుబ్బయ్య అటవీ క్షేత్రాధికారి వారి సారథ్యంలో రేంజ్ సిబ్బంది అందరూ కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం నిర్వహించడమైనది.



# ఘనంగా టంగుటూరి 153వ జయంతి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను శనివారం స్థానిక ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు నిర్వహించారు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, రాష్ట్ర క్రమశిక్షణ సలహా సంఘాల సభ్యులు బండాత్మకూరు సుదర్శన శర్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మండెం సుబ్రహ్మణ్యం శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బండాత్మకూరు సుదర్శన శర్మ మాట్లాడుతూ నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో 1872 ఆగస్టు 23న ఆయన జన్మించి 1940 -1950 లలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించి ఆంధ్రప్రదేశ్ కు ప్రథమ ముఖ్యమంత్రి అయ్యారు స్వాతంత్ర పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు టంగుటూరి సేవలు మరపురానివి, మరువ లేనివి అని ఆయన అన్నారు.

# పేరుకుపోయిన చెత్త

▪ వెలగని వీధి దీపాలను పరిశీలించిన రాజంపేట డిఎల్పిఓ ▪ అంబేద్కర్ సాక్షిగా వెలగని వీధి దీపాలు పేరుకుపోయిన చెత్త కథనంపైస్పందన



**చిట్వేలి మేజర్‌న్యూస్** : అంబేద్కర్ సాక్షిగా వెలగనివీధిదీపాలు పేరుకుపోయిన చెత్త కథనానికి ఎట్టకేలకు రాజంపేట డిఎల్పిఓ మస్తాన్ వలి, అంబేద్కర్ సర్కిల్ ను శనివారం, సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని సంవత్సరాలు గడిచిన చెత్త తీసి ప్రజలకు కావలసిన వాటిని సమకూర్చాల్సిననీవు ఏం చేస్తున్నావని పంచాయతీ కార్యదర్శులు ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టవలసిన అవసరం మనందరిపై ఉందని నిర్లక్ష్యం వహిస్తే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామనిఆపంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. అంబేద్కర్ సర్కిల్లో వేసిన బోరును మోటర్ అమర్చిన విధానాన్ని పరిశీలించారు అక్కడనే వ్యాపారం చేసుకునే వారు పొయ్యి వెలిగించి వంట చేసే విధానాన్ని చూసి వారిపై చర్య తీసుకోవాలని వాటిని తొలగించే విధంగా ముందుకు వెళ్లాలని డిఎల్ పి ఓకార్యదర్శి కి సూచించారు.

**మేము పన్ను కడుతున్నాం : ఇక్కడి సమస్యలకు పరిష్కారం ఎక్కడ : న్యాయవాది నరేష్**

మేము పన్ను కడుతున్నామని కనీస వసతులు అంబేద్కర్ సర్కిల్లో చూపించవలసిన పంచాయితీ కార్యదర్శి ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు సార్ చెప్పండి మీరు అని పరిశీలించను వచ్చిన డీఎల్పిఓ ను స్థానికంగా నివాసం ఉంటున్న న్యాయవాది



ప్రశ్నించారు. అంబేద్కర్ సర్కిల్లో సుమారు 50 కుటుంబాలు ఉన్నాయి. చిరు వ్యాపారస్తులు ఉన్నారు. కాలవల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకు పోతున్న ఈ అధికారికి మొరపెట్టుకున్న పంచాయతీ కార్యదర్శి స్పందించకపోవడంతోనే పాత్రికేయులను ఆశ్రయించి మా సమస్యలను చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందని డిఎల్పిఓకు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది దగ్గరుండి రాజంపేట డి ఎల్ పి ఓ కు ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త సమస్యలను వెలగని వీధి దీపాలను అందని త్రాగునీరు సమస్య క్షుణ్ణంగా దగ్గరుండి చూపించారు. స్పందించిన రాజంపేట అధికారి త్వరగా తిన ఇవన్నీ పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించడంతోపాటు వీటిపై శ్రద్ధ వహించకపోతే నీపై ఉన్న త అధికారులకు ఫిర్యాదు చేస్తామని కూడా తెలిపారు. ఆ ప్రాంత ప్రజలు అధికారులు స్పందించడంతో నేటి దినపత్రిక సూర్య, యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ వేడుకలు

అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్య దర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి శనివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి శ్రావణ శనివారం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వారందరికీ డిష్ హెడ్ మెకానిక్ గురవయ్య అన్నదానం ఏర్పాటు చేశారు. రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారు మోగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,శాంతిసౌభాగ్యాలతోవర్ధిల్లాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయఅర్చకులుప్రసాద్‌బాబునిఆశీర్వదించితీర్థప్రసాదాలు అందజేశారు .కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబుకి ఆలయ కమిటీ వాకా అన్నయ్య ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

# సైబర్ చట్టంపై న్యాయవాదులు అవగాహన పెంచుకోవాలి

– ఏపీ హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** న్యాయవాదులు సైబర్ చట్టం,ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీ హైకోర్టు ఫార్మర్ జడ్జి జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ తెలిపారు. శనివారం మదనపల్లె బార్ అసోసియేషన్ కార్యాలయంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై వర్క్ షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రస్తుతం పెచ్చుమీరిన సైబర్ నేరాలను నిరూపించే క్రమంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్సుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు తగ్గ పలు సెక్షన్లను పూర్తి అవగతం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. వాటి అవగాహన అవసరమైన కొన్ని ప్రాము ఖ్యమైన అంశాలను వివరించారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు జస్టిస్ డాక్టర్ రాధాకృష్ణ కృపాసాగర్ ను పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలోబార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి,జనరల్ సెక్రటరీ



మనోహర్,జాయింట్ సెక్రటరీ సోమశేఖర్,రెండవ అదనపు జిల్లా జడ్జి సూర్యనారాయణ మూర్తి, న్యాయమూర్తులు శ్రీలత,సుభాన్,శిరీష,కీర్తన,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో అమావాస్య పూజలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో అమావాస్య పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం, మధ్యాహ్నం నుండి శనివారం, 11 గంటల వరకు అమావాస్య ఘడియలు ఉండడంతో విశేష పూజారి కార్యక్రమాలు భద్రకాళి, అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం పుష్పార్చన కుంకు మార్చన ప్రత్యేక అమావాస్య పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనిఅమావాస్యఘడియల్లో అమ్మవారిని సేవించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# మురికినీటి కాలువలపై మూతలు అమర్చండి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండల కేంద్రంలో మురికినీటి కాలువను ఏర్పాటు చేసి పైన మూతలు వేయకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక మహిళలు అధికారులను నిలదీశారు. శనివారం మసీదు వీధిలోని మహిళలు కాలువల నుండి దుర్వాసన తోపాటు దోమలు ప్రబలి వ్యాధుల బారిన పడుతున్నామని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా లకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా బస్టాండ్ కాలనీలో మురికి నీరు నడిరోడ్డుపై మారడంపై అధికారులు పరిశీలించి వెంటనే కాలవల నిర్మాణాలతో పాటు కాలువల పై మూతలు వేయడానికి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులను ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరమణ, ఏఈ రమణ పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం – ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. బాబు

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటూ దైనందిన విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించవచ్చని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ, బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం ఆవరణంలోపరిసరాలనుస్వయంగా శుభ్రపరిచారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూభాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలనిసూచించారుకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు



# మందగిరి శనేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్:** కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలోని కను ములోపల్లి గ్రామ సమీపాన వెలసినశ్రీమందగిరి శనీశ్వరుని ఆలయంలో శనివారం, అమా వాస్య సందర్భంగా శని గ్రహ దోష నివారణ కొరకై భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈసందర్భంగాఆలయ పూజారి సుబ్రహ్మణ్యం శర్మ శనివారం మాట్లాడుతూ శని అమావాస్య సందర్భంగా శని గ్రహ దోష నివారణ కొరకై, కడప, అట్లూరు ఒంటిమిట్ట రాజంపేట, కోడూరు తదితర గ్రామాల భక్తులు శని గ్రహ పూజలు చేయించుకున్నారని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామని ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ తెలిపారు.

# విశ్వం కళాశాలలో వీఎల్ఎస్ఐ పిజికల్ డిజైన్ అంశంపై వెభినార్

– హాజరైన రేడియంట్ సెమీకండక్టర్స్ డైరెక్టర్ పిడి ఎం.మధుసూదనరావు





**కురబలకోట,మేజర్‌న్యూస్** : కురబలకోట మండలం, అంగళ్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు అకాడెమిక్ ప్రతిభను,పరిశ్రమ ఆధారిత అభ్యాసాన్ని కొనసాగించే క్రమంలో ఫ్రం ఆర్టీఎల్ టు జీడీఎస్ – 2 : ఎ డీప్ డైవ్ ఇంటు వీఎల్ఎస్ఐ ఫిజికల్ డిజైన్ అనే అంశంపై సాంకేతిక వెబినార్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ)విభాగాలుకలసి శనివారం కళాశాల సెమినార్ హాలు నందు నిర్వహించారు.ఈ సదస్సు రేడియంట్ సెమీకండక్టర్స్ డైరెక్టర్ పిడి ఎం.మధుసూదనరావు ఆధ్వర్యంలో జరిగింది.ఎం.మధుసూదన్ రావు వీఎల్ఎస్ఐ ఫిజికల్ డిజైన్‌లోని మొత్తం ప్రాసెస్‌పై విలువైన విశ్లేషణను అందిస్తూ అకాడెమిక్ కాన్సెప్ట్స్ మరియు ఇండస్ట్రీ ప్రాక్టీసెస్ మధ్యనున్న ఖాళీని పూరించ వలసిన అవసరం ఉందని,అందుకు అనుగుణంగా ఈ వెబినార్ విద్యార్థులకు రిజిస్టర్ ట్రాన్స్ ఫర్ లెవల్ (ఆర్టీఎల్) నుండి జీడీఎస్ – 2 వరకు జరిగే కీలక మార్పును అర్థం చేసుకునేలా చేసి,సెమీకండక్టర్ చిప్ డిజైన్ మరియు తయారీలోని ప్రాధాన్యమైనదశలనుఅవగాహనకలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సెమీకాన్ టెక్నో ల్యాబ్స్ ఇండస్ట్రీ ప్రోత్సాహంతో జరపడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మా కళాశాల యొక్క దృష్టికోణంలో కీలక భాగం.భవిష్యత్తు సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయడంలో అలాగే వీఎల్ఎస్ఐ, సెమీకండక్టర్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ వంటి ఆధునిక రంగాలలో ఉన్నతస్థాయి జ్ఞానాన్నిఅందించడంలోఇవిఎంతోఉపయోగకరమ న్నారు .విశ్వంఇంజనీరింగ్‌కళాశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ నిపుణులచే నిర్వహించబడే జ్ఞాన భాగస్వామ్య కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తూ విద్యార్థులు వాస్తవిక అనువర్తనాలపై అవగాహన పెంపొందించుకునేలా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తున్నామని దీని ద్వారా వారి ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యం మరింతబలోపేతంఅవుతాయనితెలియజేశారు. కార్యక్ర మంలోఇంజనీరింగ్‌కాలేజ్ఈసిఈఈఈఈ విద్యార్థులు, వివిధవిభాగాలడీన్స్,హెచ్ఓడిలుఅధ్యాపకులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణాలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

– 2026 కల్లా మెడికల్ కాలేజీని ప్రారంభించాలి – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాల నిర్మాణం ఆగింది కాసుల కోసమేనని,కూటమి ప్రభుత్వం వైఖరితో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ఆరోపించారు.శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు,సీపీఎం నాయకులతో కలిసి మదనపల్లెలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మెడికల్ కళాశాల ప్రాంతాన్ని,నిర్మించిన భవనాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022లో వైసీపి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటుకు మదనపల్లె,ఆదోని,మార్కాపురం,పులివెందులలో అగ్రిమెంట్ చేసుకుందన్నారు. 2023 కల్లా భవనాలను పూర్తి చేసి,2024లో కళాశాలలను ప్రారంభించాలనుకున్నారన్నారు.ఇందులో భాగంగానే మదనపల్లెలో రూ.472 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే పనులు ఆలస్యంగా జరగడంతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో–2025 నాటికి క్లాసులు ప్రారంభించాలని రూ.12 కోట్లతో తాత్కాలిక భవనాలకు నిధులు మంజూరు చేశారన్నారు.ఈ తాత్కాలిక భవనాలకు కోసం రూ.7 కోట్లు ఖర్చు చేస్తే అందులో కనీసం కోటి రూపాయల పనులు కూడా జరగలేదని ఆరోపించారు.బిల్డింగులు ప్రారంభం కాక మునుపే పూర్తిగా పాడైపోయాయని,వర్షం వస్తే ఉరుస్తూ,కూలిపోయే స్థితికి చేరాయన్నారు.మరి ఈ ధనమంతా ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు.ఈ క్రమంలో ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే పూర్తిగా నిర్మాణాలను ఆపి వేశారని,ప్రారంభం కావాల్సిన మెడికల్ కాలేజీని ప్రారంభించ లేదన్నారు.దీంతో నిర్మాణమైన భవనాల పెచ్చులు ఊడిపోయే స్థితికి చేరడంతో పాటు నిర్మాణ ప్రదేశంలో రూ.10 కోట్ల విలువైన వస్తు సామాగ్రి పాడైపోయే దుస్థితికి చేరాయన్నారు.ఈ డబ్బంతా ప్రజల మీదపడే భారమేనన్నారు. కూటమి ప్రభుత్వం పి4 విధానాన్ని తీసుకొచ్చి ప్రజాధనం కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని,ఇది దుర్మార్గమైన చర్య అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన రూ.472 కోట్లలో ఖర్చయినవి పోనూ తక్కిన రూ.400 కోట్లను వెంటనే విడుదల చేసి మెడికల్ కాలేజ్ భవన నిర్మాణాలు పూర్తి చేసి 2026లో కాలేజీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీతో కలిసి వచ్చే శక్తులను,రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను ఏకం చేసి రాష్ట్రస్థాయి ఆందోళనకు పిలుపునిస్తామన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సర్వజన బోధనాసుపత్రిగా మార్పు చేయడంతో ఇక్కడి ప్రజలు ఎంతో సంతోషించారన్నారు. మెరుగైన వైద్య సౌకర్యాలు అందు తాయని,అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. 2024 లో మెడికల్ కాలేజ్ ప్రారంభం కానున్న క్రమంలో ప్రొఫెసర్లు,అన్ని విభాగాల హెచ్ఓడీలు, వైద్య సిబ్బంది నియమింపబడ్డారు.రూ.12 కోట్లతో బిల్డింగ్ పనులు ప్రారంభించారు.అయితే కూటమీ ప్రభుత్వం రాగానే వీటన్నిటిని నిలుపుదల చేసి,వైద్యులను,వైద్య సిబ్బందిని తరలించి మదనపల్లె ప్రజల ఆశలపై నీళ్లు చల్లారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మెడికల్ కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, రామకృష్ణ, రామ్మూర్తి, శ్రీరాములు,రాజు,కృష్ణప్ప,అఫ్రిది,జయబాబు,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పింఛన్లు రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వం విరామించుకోవాలి

సిఐటియు డిమాండ్




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు సిఐటియు కార్యాలయంలో అర్హులైన వికలాంగుల పింఛన్లు రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని, అన్నమయ్య జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల మండల కన్వీనర్ కర్రతోటి.హరి నారాయణ, రైల్వే కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. వికలాంగులు పింఛన్ దారులు అనర్హులు పేరుతో నిజమైన వికలాంగులకే పింఛన్ రద్దుకు నోటుసులు ఇచ్చారని నోటుసులు అందుకున్న వారు ఒక్కరు కూడా అనర్హులు లేరన్నారు. అనార్హులకి, రద్దు చేస్తే అభ్యంతరం లేదని, నిజమైన వికలాంగులకు, నోటీసులు ఇచ్చారన్నారు. తిరిగి డాక్టర్ సర్టిఫికేట్ తెస్తేనేపింఛన్అని చెప్తున్నారు అన్నారు. అనర్హులైన వారికి ఒక్కరికి కూడా నోటుసులు ఇవ్వలేదన్నారు. అనర్హులను గ్రామాల్లోనే గుర్తించి గ్రామ సచివాలయంలోనేపింఛన్లు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామాల్లోనే నిజమైన అనర్హులని గుర్తించి వారి పింఛన్లు రిపోర్ట్ ఇచ్చిన డాకర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలన్నారు . 40% ఉంటేనే పెన్షన్లు ఇస్తున్నారని, 30% ఉన్న, నిరుద్యోగులు అయితే పెన్షన్లు ఇవ్వాలనికోరారు.పెన్షన్లు,ఎన్డీఏకూటమి, దయా దక్షిణాలతోఇవ్వలేదని,వికలాంగుల పోరాటంతోనే, సామాజిక పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. దాదాపు లక్ష మందికి, నోటీసులు ఇచ్చారన్నారు. వారికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదన్నారు. ఎవరైనా అనర్హులు ఉన్నారని ఫిర్యాదు చేస్తేనే, విచారించి, నోటీసు వాళ్ళన్నారు. ఏ విచారణ లేకుండా, నోటీసులు, నిజమైన వికలాంగులకు, ఇవ్వడంతో, వికలాంగులుఆందోళనలోఉన్నారని భయభ్రాంతులకు గురయ్యారని, ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు కూడా, పెన్షన్ తీసే అధికారం ప్రభుత్వానికి లేదని, కొత్తవారికి, అర్హులకు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. నిజమేన పెన్షన్ దారులు అర్హులకు ప్రభుత్వం పింఛన్లు రద్దుకోసం ఇచ్చిన నోటుసులు వెంటనే రద్దుచేసి సెప్టెంబర్ నెలనుండిపింఛన్లుసక్రంగాపంపిణి చేయాలన్నారు. ఓ పక్క నిరుద్యోగంతో, మరోపక్క అంగవైకల్యం వికలాంగులుపనిలేకఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. విభిన్న ప్రతిభావంతులైనవికలాంగుల చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.